తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
21.02.2025 | పేజీలు : 08
Follow :

## అభివృద్ధే మంత్రంగా కాంగ్రెస్ పాలన

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం కావాలి
- అభ్యర్థి నరేందర్ రెడ్డిపై విమర్శలు తిప్పికొట్టండి
- కార్యకర్తలకు మానకొండూరు ఎమ్మెల్యే దిశానిర్దేశం

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):**ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపును ఖాయం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఎల్.ఎం.డీ కాలనీలో గురువారం తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన మండల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని, దీని ఫలితాల ప్రభావం రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై పడుతుందనే విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. అందుకే కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని ఆయన కోరారు.



పట్టభద్రులను పోలింగ్ బూత్ వరకు తీసుకు రావల్సిన బాధ్యత పార్టీ క్యాడర్ పై ఉందన్నారు. కులమతాల పేరిట ఓట్ల రాజకీయాలు తగదని కుల మతాల పేరుతో ప్రతిపక్ష పార్టీలు ఓట్ల రాజకీయాలు చేస్తున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు. మతాల పేరిట ఓట్లు అడగడం కాంగ్రెస్ పార్టీ విధానం కాదని ఆయన స్పష్టం చేశారు. అందుకే రాష్ట్రంలో అభివృద్దే మంత్రంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సాగుతోందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగానే మహిళలకు ఉచిత బస్సు, రైతు అన్ని వర్గాల ప్రజలకు, రైతులకు మేలు

మిగతా 2లో..

## పట్టభద్రుల పక్షం నరేందర్‌రెడ్డి..

**సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**

**గోదావరిఖని, జనంసాక్షి:**
ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ గా ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి పట్టభద్రులకు పిలుపునిచ్చారు. గురువారం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన సిపిఐ నగర సమితి ముఖ్య కార్యకర్తలు మరియు గ్రాడ్యుయేట్‌ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి మద్దతు తెలిపిందని గ్రాడ్యుయేట్లు అందరూ మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్‌రెడ్డికి వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. రాష్ట్రంలో కార్పొరేట్ విద్యతో రాష్ట్ర పేరెంట్స్‌ను ఆర్థికంగా దోచుకుంటున్న క్రమంలో పేద మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటులో ఉంటూ ఆల్ ఫోర్స్



విద్యాసంస్థలను నెలకొల్పి వేలాదిమంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది దేశంలోని ముఖ్యమైన వైద్య విద్యలో, ఐఐటి కళాశాలలో ప్రముఖ ఉద్యోగ సంస్థల్లో అగ్రశ్రేణి లో నిలబెట్టడానికి తన వంతు కృషిచేసి విద్యార్థుల భవిష్యత్తు తన భవిష్యత్తుగ భావించి శ్రమించిన నరేందర్ రెడ్డి ఎమ్మెల్సీ గా గెలిస్తే పట్టభద్రుల హక్కుల కోసం ప్రభుత్వంతో పోరాడి హక్కులు సాధిస్తారని ఆయన వివరించారు. కరీంనగర్ జిల్లా తో పాటు చుట్టుపక్కల ఉన్న విద్యార్థులంతా

మిగతా 2లో..



## రాజన్న ఆలయానికి జాతర ఉత్సవ కమిటీ ఏర్పాటు

**- 29 మంది సభ్యులతో జంబో కమిటీ ప్రకటించిన ప్రభుత్వం.**

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 (జనంసాక్షి):వేములవాడ శ్రీ రాజరాజశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల 25 నుండి 27 వరకు జరిగే మహా శివరాత్రి జాతర వేడుకల ఉత్సవ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా 29 మంది సభ్యులతో కూడిన జంబో ఉత్సవ కమిటీ ఏర్పాటు ప్రకటించింది. ఈనెల 23 నుండి 28 వరకు కమిటీ సభ్యులు పదవిలో కొనసాగనున్నారు. ఈ మేరకు దేవాదాయ శాఖ కమిషనర్ ఈ. శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు.

**జాతర ఉత్సవ కమిటీ సభ్యులు.**

అనుముల చంద్రం,వడ్డేపల్లి వెంకటరమణ, కే.రాజిరెడ్డి ,సి. విజయలక్ష్మి,సాగరం వెంకటస్వామి,

మిగతా 2లో..

## అబద్ధపు ప్రచారాలు మానుకోవాలి

**సిరిసిల్ల పరిశ్రమ అనుబంధ సంఘాల ఐక్యవేదిక**

సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 20 (జనం సాక్షి) సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమపై పట్టణ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మాట్లాడిన మాటలు అసత్య ఆరోపణలేనని ఆ మాటలని ఖండిస్తున్నామని వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల ఐక్యవేదిక నాయకులు తాటిపాముల దామోదర్, ఆడెపు భాస్కర్, పంతం రవి.లు అన్నారు. సిరిసిల్లలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి మాట్లాడిన




మాటలు ప్రజల్ని తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయని మండిపడ్డారు, ఆయనకు రావలసిన బతుకమ్మ చీరల బకాయిలు పూర్తిగా అతని ఖాతాలో జమ చేయడం జరిగిందని ఇది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్

## త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు

**కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):**త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో త్రాగునీరు, పారిశుధ్యం, పన్నుల వసూళ్లు తదితర అంశాలపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే వేసవి కాలంలో పట్టణ ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రతీరోజూ నిరంతర నీటి సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైన పక్షంలో బోర్



వెల్స్ మరమ్మత్తులు చేయించాలని తెలిపారు. పట్టణం లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ ప్రతీ రోజూ నిర్వహించాలని,

మిగతా 2లో..

## కరీంనగర్ డెయిరీ ప్లాంట్ తాత్కాలికంగా మూసివేత

**సరైన అనుమతులు లేకపోవడంతో**
**చర్యలు చేపట్టిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**అనంతరం ప్రభుత్వ విప్ ఆది**
**చొరవతో తిరిగి ప్రారంభమైన డైరీ**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 (జనంసాక్షి)** వేములవాడ అర్బన్ మండలం లోని అగ్రహారంలో కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ డెయిరీ ప్లాంట్ కు సరైన అనుమతులు లేకపోవడంతో, ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా తాత్కాలికంగా మూసివేసినట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ మిల్క్ డైరీకి పరిశ్రమల శాఖ, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, రెవెన్యూ శాఖ నుండి ల్యాండ్ కన్వర్జేషన్ అనుమతులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్

మిగతా 2లో..



**వర్క్‌మ్యాన్ ఇన్‌స్పెక్టర్స్ సదస్సులో సుధీర్ జీ**




**గోదావరిఖని, జనంసాక్షి:**స్థానిక ఇల్లంద్ క్లబ్‌లో సింగరేణి ఆర్‌జీ-1 జీఎం డి. లలిత్‌కుమార్ అధ్యక్షతన గనులలో పనిచేసే వర్క్‌మ్యాన్ ఇన్‌స్పెక్టర్స్‌కు భద్రతాపై అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. వర్క్‌షాఫ్

## రక్షణతో కూడిన భద్రతా ప్రమాణాలు పాటించాలి

కార్యాచరణ ద్వారా ఆచరణాత్మక పనిని చర్చించడానికి సమావేశం నిర్వహించామన్నారు. కార్యక్రమానికి డీజీఎం (మెకానికల్) సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ సుధీర్ జి. ఖైసారే, డీడీఎంఎస్ (మైనింగ్) బానోతు వెంకన్న, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్వీ సూర్యనారాయణ, డీఎంఎస్ (ఎలక్ట్రికల్) విశ్వనాద్ బిహేరా, ఎఐటీయూసీ ప్రధానకార్యదర్శి రాజ్‌కుమార్, అధికారుల సంఘం కార్యదర్శి పెద్ది నర్సింహులు హాజరయ్యారు. మొదట జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదట గనులలో వివిధ కారణాల వలన మరణించిన వారి ఆత్మశాంతి కొరకు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సుధీర్ జి. ఖైసారే, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేస్తూ.. ఈ వర్క్‌షాఫ్ ద్వారా అవగాహన కల్పిస్తూ సంస్థలో పని చేయటానికి అన్నీ గనులు, డిపార్ట్‌మెంట్లలో వివిధ పనులను రక్షణతో భద్రతా ప్రమాణాలు పాటిస్తూ జాగ్రత్తగా, ప్రమాద రహితంగా పనిచేయడంలో వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్‌ల పాత్ర ఎంతగానో ప్రాముఖ్యమైనదన్నారు. తగిన శిక్షణను ఇచ్చే ఉదేశ్యంలో, వారి పనులకు సంబంధించిన విషయాలపై అధికమైన అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఒక్కరోజు వర్క్‌షాఫ్ నిర్వహించారు. అలాగే యూనియన్ ప్రతినిధులు, వ్యక్తుల సందేహాలను పరిగణలోకి తీసుకొని రక్షణపై రాజి లేకుండా పనిచేసి, చట్టపరమైన జాగ్రత్తలు అమలు పర్చుతూ సంబంధిత ప్రదేశాలలో ఎల్లవేళలా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోశం, ఆర్జీ రీజియన్‌కు సంబంధించిన ఆర్జీ-1,2,3, భూపాలపల్లి ఏరియాల జనరల్ మేనేజర్స్, అన్ని ఏరియా రక్షణ అధికారులు, ఏరియా ఇంజనీర్స్, అన్ని గనుల సేఫ్టీ ఆఫీసర్స్, వర్క్ మెన్ ఇన్స్ పెక్టర్స్, మైనింగ్, మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్‌కు సంబంధించిన వారు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయానికి జాతర ఉత్సవ కమిటీ ఏర్పాటు

పాత సత్యలక్ష్మి, కూరగాయల కొమురయ్య,సంద్రగిరి శ్రీనివాస్,నాంపల్లి శ్రీనివాస్,పులి రాంబాబు,తూము సంతోష్, వకులాభరణం శ్రీనివాస్,పిల్లి కనకయ్య,సంగ స్వామి, జగన్మోహన్ రెడ్డి, చేపూరి గంగయ్య, చింతపల్లి రామస్వామి, కాయతి నాగరాజు, తొట్ల అంజయ్య,ఏనుగు రమేష్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ధర్న మల్లేశం, ఒలిమినేని నిత్యానందరావు, గొట్టె ప్రభాకర్, బుస్సా దశరథం,తాటికొండ పవన్,ముప్పిడి శ్రీధర్, సుగూరి లక్ష్మి,తోట లహరి పేర్లను ప్రకటించింది.

## త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు

సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించాలని తెలిపారు.మున్సిపల్ పరిధిలో నాటిన మొక్కలకు వాటరింగ్ నిర్వహించి సంరక్షించాలని తెలిపారు. అనంతరం డి.ఆర్.సి.సి. కేంద్రం, సెగ్రిగేశన్ షేడ్ లను కలెక్టర్ పరిశీలించారు. కంపోస్టు ఎరువును వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. డంపింగ్ యార్డ్ ల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు.అనంతరం తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ను కలెక్టర్ సందర్శించి, పదవ తరగతి విద్యార్థుల చదువు, వార్షిక పరీక్షల సన్నద్ధత, భోజనం తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ఉత్తర్ణత శాతం వివరాలు అడిగారు. ఈ సంవత్సరం కూడా వంద శాతం ఉత్తీర్ణత శాతం సాధించాలని తెలిపారు. పరీక్షల నేపథ్యంలో ఒత్తిడికి లోనుకాకుండా ఉండాలని తెలిపారు. వచ్చే సంవత్సరం ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించాలని సూచించారు. విద్యార్థులతో శానిటేషన్ పోస్టర్ ను , మాథ్స్ , ఫిజికల్ సైన్స్ కు సంబంధించిన వాటిపై విద్యార్థులను అడిగి బోర్డుపై జవాబు రాబట్టారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ రమేష్, తహసీల్దార్ మహేందర్, ఇన్చార్జి ఎంపీడీఓ ప్రకాష్, పలు శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యుపిఎస్ దుర్గయ్య పల్లె పాఠశాలలో కలెక్టర్ సందర్శన..



**గోదావరిఖని, జనంసాక్షి:** స్థానిక యుపిఎస్ దుర్గయ్యపల్లి పాఠశాలను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ టీం సందర్శించి తరగతి వారీగా విద్యార్థుల నైపుణ్యాలను పరీక్షించారు ఒకటవ తరగతి రెండవ తరగతి విద్యార్థులు కనబరిచిన ప్రతిభను ప్రశంసించారు.జిల్లా విద్యాధికారి మాధవి ఒకటవ తరగతి విద్యార్థి ఆదిత్య గణితంలో కనబరిచిన ప్రతిభ కు చాలా సంతోషించారు పాఠశాల ఉపాధ్యాయులను ఎంతగానో అభినందించారు. ఆదిత్య కనబరిచిన ప్రతిభకు పురస్కారంగా ఆర్డీఓ సంపత్‌రెడ్డి రెండు వేల రూపాయలు నగదు బహుమతిని అందించారు ఆదిత్య పై ప్రశంసల జల్లు కురిపించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుకను విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధకు ఎంతగానో మెచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏయం ఓపీఎం షేక్, పాఠశాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ జయరాజ్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జీడీకే.11వ గనిలో రికార్డుస్థాయి బొగ్గు ఉత్పత్తి..

– సింగరేణి జీఎం లలిత్‌కుమార్..

**గోదావరిఖని, జనంసాక్షి:**సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బాలరాం ఇచ్చిన స్ఫూర్తితో ఈనెల 15వ తేదీన సింగరేణిలో కార్మిక చైతన్య యాత్ర జరిగింది.చైతన్యయాత్ర సందర్భంగా జిడికే.11వ ఇంక్లయిన్ ఉద్యోగులను ఉత్పత్తి.. ఉత్పాదకతా..రక్షణతో తీయాలని చైర్మన్ దిశానిర్దేశం చేశారు.వారం రోజుల లోపే తగిన ఫలితం వచ్చిందని ఆర్జీ-1 జీఎం డి.లలిత్‌కుమార్ తెలిపారు.ఒకరోజు (19-2-25) 2800 టన్నుల రోజువారి బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను రికార్డు



స్థాయిలో గురువారం 5500 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి రికార్డ్ సృష్టించారు.ఈ సందర్భంగా ఆర్జీ-వన్ జియం లలిత్‌కుమార్ జిడికె.11వ ఇంక్లయిన్‌లో ఉత్పత్తి సాధించిన ఉద్యోగులను, సూపర్‌వైజర్ స్టాఫ్, అధికారులను యూనియన్‌కు అభినందనలు తెలిపారు.రక్షణతో కూడిన ఉత్పత్తి సాధిస్తూ ఇదే ఒరవడి కొనసాగిస్తూ లక్ష్యాలను సాధించాలని జీఎం అభినందనలు తెలిపారు.

## బోయిన్ పల్లి మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

**బోయిన పల్లి ఫిబ్రవరి 20 (జనంసాక్షి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండల కేంద్రంలోని చెన్నడీ రాధమ్మ ఫంక్షన్ హాల్లో శుక్రవారం 11 గంటలకు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్నాక సమావేశం ఏర్పాటు చేసినట్టు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈ సమావేశానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హాజరు అవుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొని విజయవంతం చేయాలి అని అన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అభ్యర్థి ప్రచారం

### ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న నాయకులు

పిట్లం,ఫిబ్రవరి20,(జనం సాక్షి) గ్రాడ్యుయట్,టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ తేదీ గడువు సమీపిస్తుండటంతో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు.గురువారం మండల కేంద్రంలో పట్టాభద్రుల ఎన్నికల ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని తెలిపారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ మాజీ సభ్యుడు ఎంపీ బీబీ పాటిల్,జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు,జిల్లా ఇంచార్జ్ రంగారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి రాము,ఆయా మండలాల అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో పేదలకు శ్రమజీవులకు చోటెక్కడ?

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):**కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో పేదలకు శ్రమజీవుల కు చోటెక్కడని గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిఐటియు. రైతు. వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025,.26 సంవత్సరాల బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ జిల్లా సెమినార్ జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ హాజరైనారు. సెమినార్ ను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి ఒకటవ తేదీన ప్రవేశపెట్టిన 2025, 26 సంవత్సరాలకు ప్రవేశపెట్టిన 50 లక్షల 65,346 కోట్లు వార్షిక బడ్జెట్లో లో పేదలకు కార్మిక వర్గానికి ఎలాంటి కేటాయింపులు దక్కలేదని,
ఈ బడ్జెట్ కేవలం కార్పొరేట్ల కు దోచిపెట్టే బడ్జెట్ గా ఉందని, మధ్యతరగతి ఉద్యోగులను మాయ చేస్తూ తమ ఆదాయంలో పన్ను రాయితీని ప్రకటిస్తూనే కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లుగా 12 లక్షల 75000 దాటిన ఒక్క రూపాయి పెరిగిన నాలుగు లక్షల పన్నును విధించింది ఇది దుర్మార్గం మరోవైపు ఇన్సూరెన్స్ రంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను 100% స్వాగతిస్తూ ప్రకటన చేయటం దేశవ్యాప్తంగా ఉన్న ఎల్ఐసి జిఐసి పోస్టల్ బీమా లాంటి సంస్థలను నీరుగారుస్తూ ప్రైవేటు వ్యక్తుల పరం చేసిందని, విద్యుత్తును ప్రైవేటీకరిస్తూ భారతదేశానికి తలమానికంగా ఉన్న వ్యవసాయ రంగానికి పెద్ద ఎత్తున దెబ్బకొట్టేందుకు ప్రయత్నాలు చేసిందని సంవత్సరాల అనేక కష్టాలు బడి రైతాంగం



వ్యవసాయ దారులు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని పోరాటం చేస్తున్నప్పటికీ కేంద్ర బడ్జెట్లో పంటల గిట్టుబాటుకు సంబంధించిన ప్రకటన చేయకపోవడం తీవ్ర వ్యతిరేకతను కేంద్ర బిజెపి ప్రభుత్వం కూడగట్టుకుందన్నారు. పట్టణ ప్రాంతాలలో కోటి ఇండ్ల నిర్మాణానికి తక్షణమే పూనుకొని ఇండ్ల నిర్మాణం చేపట్టాలని దేశవ్యాప్తంగా అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు బీమా సౌకర్యాన్ని కల్పించాలని, వలస కార్మిక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు,. తెలంగాణ రైతు సంఘం . జిల్లా కార్యదర్శి మూతిరామ్, సిఐటియు జిల్లా నాయకుడు వెంకట్ గౌడ్, మున్సిపల్ జిల్లా అధ్యక్షుడు రాజనర్సు, కార్యదర్శి మహబూబ్, ఉపాధ్యక్షుడు కాట్రియాల ప్రభు, గ్రామపంచాయతీ బాల్ నర్సు, మిషన్ భగీరథ అధ్యక్షుడు అనిల్, ప్రతినిధులు విజయ్, నర్సింలు భూలక్ష్మి నర్సింలు సాయిలు పురుషోత్తం లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల పక్షం నరేందర్‌రెడ్డి..

నరేందర్ సార్ ట్యూషన్ చెప్తేనే తాము విద్యలో రాణిస్తామనే భావనతో వందలాదిగా సార్ ట్యూషన్ లో చేరిన విద్యార్థుల భవిష్యత్తు కోసం తను పీహెచ్డీ లాంటి ఉన్నత విద్యను త్యాగం చేసి తన విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దిన త్యాగశీలి నరేందర్ రెడ్డి అని ఆయన కొనియాడారు. సిపిఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం, నాయకులు గౌతమ్ గోవర్ధన్, కే.కనకరాజు, ఆరెల్లి పోషం, సంకె అశోక్, మానాల శ్రీనివాస్, పడాల కనకరాజు, మణి కంఠ రెడ్డి, తాళ్లపల్లి మల్లయ్య, కడారి సునీల్, మార్కపురి సూర్య, రేణికుంట్ల ప్రీతం, తొడుపునూరి రమేశ్ కుమార్, సాదుల శివ, ఆసాల నవీన్, రణవేణి సుధీర్‌కుమార్, నాగరాజు శ్రీధర్, భార్గవ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే మంత్రంగా కాంగ్రెస్ పాలన

చేసే విధంగా చర్యలు చేపట్టిందని, దీంతో అన్నివర్గాల ప్రజలు లబ్ధిపొందారని ఆయన చెప్పారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బొంగోని రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రెడ్డిగాని రాజు, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ డెయిరీ ప్లాంట్ తాత్కాలికంగా మూసివేత

### సీజ్ చేసిన డైరీ కేంద్రం తిరిగి ప్రారంభం

వారి అనుమతులు,మున్సిపల్ శాఖ అనుమతులు లేనందున తాత్కాలికంగా కరీంనగర్ డెయిరీని తాత్కాలికంగా మూసి వేయడం జరిగిందని తెలిపారు.వేములవాడ టౌన్ ప్లానింగ్ అధికారులు ముందస్తుగా నోటీసులు జారీ చేయగా,వాటిని తీసుకోవడానికి నిరాకరించడం జరిగిందన్నారు.జిల్లాలోని పాడి రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయంగా విజయ డెయిరీ ఆద్వర్యంలో అధిక ధరకు పాలను సేకరించడం జరుగుతుందన్నారు. పాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే 8341031867, 9121160538, 9398684240 సెల్ నెంబర్ లలో సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

**సీజ్ చేసిన అగ్రహారం కరీంనగర్ డైరీ కేంద్రం తిరిగి ప్రారంభం.**

వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం వద్ద గల కరీంనగర్ డైరీ కేంద్రాన్ని గురువారం ఉదయం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు సీజ్ చేశారు ఈ విషయంపై రైతులు సిరిసిల్ల కరీంనగర్ రహదారిపై ధర్నా కూడా నిర్వహించారు విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి కరీంనగర్ పాలకేంద్రం వేసిన సీజు తొలగించారు.కరీంనగర్ డైరీ చైర్మన్ రాజేశ్వరరావు, జిల్లాలోని గ్రామాల రైతుల నుండి వచ్చిన సమాచారం మేరకు సీజ్ చేసిన కరీంనగర్ డైరీ శీతలీ కరణ కేంద్రాన్ని తిరిగి తెరిపించాలని జిల్లా కలెక్టర్ తో ప్రభుత్వ విప్ ఆది మాట్లాడి కరీంనగర్ డైరీ ని తిరిగి ఓపెన్ చేయించారు. జర శీతలీ కరణ కేంద్రానికి సంబంధించి అనుమతులకు సమయం ఇచ్చి రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని పాలసీతలీకరణ కేంద్రాన్ని తిరిగి ప్రారంభించాలని కలెక్టర్ ను కోరగానే ఓపెన్ చేయించారు.ఇట్టి విషయాన్ని ప్రభుత్వ విప్ మంత్రి పొన్నం దృష్టికి తీసుకె ళ్లారు.రైతులందరూ యధావిధిగా తమ పాలను కరీంనగర్ పాల డైరీ కేంద్రాల్లో పోయాలన్నారు.

## అబద్ధపు ప్రచారాలు మానుకోవాలి

ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బతుకమ్మ చీరలకు సంబంధించి 90% డబ్బులను ఇప్పటికే జమ చేసిందన్నారు. సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమను పూర్తిగా సంక్షోభానికి నెట్టింది బిఆర్ఎస్ పార్టీ అని ఆరోపించారు. గత ప్రభుత్వ బతకమ్మ చీరల బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా స్వశక్తి సంఘాల మహిళలకు రెండు చీరలు ఇచ్చే విధంగా ఆర్డర్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ నాయకులు అబద్ధపు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. లేనిచో ఈ ప్రాంత ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఐక్యవేదిక నాయకులు అంకారపు రవి, దూడం శంకర్, బూట్ల నవీన్, బండారి అశోక్, నల్ల ప్రదీప్, శ్రీ గాద మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చిల్డ్రన్ పార్కును ప్రారంభించిన ఐజి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 (జనంసాక్షి)**

కామారెడ్డి జిల్లాలోని దేవునిపల్లి పిఎస్ లో కామారెడ్డి ఎస్పీ సింధు శర్మ ప్రత్యేక కృషి తో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్కును మల్టీ జోన్ 1, ఐజి చంద్రశేఖర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. పిఎస్ ఆవరణలో ఒక మొక్క నాటారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎస్పీ సింధు శర్మ ఎఎస్పి బీ చైతన్య రెడ్డి, రూరల్ సీఐ



రామన్, దేవనపల్లి ఎస్ఐ రాజు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది, చిన్న పిల్లలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ జడ్పిటిసి

**నాగిరెడ్డిపేట,ఫిబ్రవరి 20 (జనంసాక్షి)**

మండలంలోని పోచారం గ్రామ రిటైర్డ్ ఎంపీడీవో మల్లికార్జునరెడ్డి కుమార్తె పూజిత వివాహ వేడుకలు హైదరాబాదులోని కొంపల్లి చంద్రారెడ్డి గార్డెన్లో నిర్వహించగా అట్టి వివాహ వేడుకల్లో మండల మాజీ జెడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి నూరేళ్ల జీవితాన్ని సుఖ సంతోషాలతో



పిల్లాపాపలతో గడపాలని ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో పోచారం గ్రామస్తులు,మండల నాయకులు,వివిధ అధికారులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం (ఎస్ సి ఎస్టీ)డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

**(కె వి పి ఎస్)జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి అశోక్**

పెద్దపల్లి,ఫిబ్రవరి 20(జనంసాక్షి) : దళితుల అభివృద్ధి కొరకు ప్రకటించిన చేవెళ్ల (ఎస్ సి ఎస్టీ)డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలనీ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘంలిజిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెపల్లి అశోక్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన పెద్దపల్లి నియోజకవర్గ స్థాయి సమావేశం లిమొదుంపల్లి శ్రావణ్, అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధిగా జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కొరకు ప్రకటించిన అంబేద్కర్ అభయహస్తం ధ్వారా ఎస్ సి ఎస్టీ కుటుంబాలకు 12లక్షలు ఆర్థిక సహాయం వెంటనే అందించాలని కోరారు.నేటికీ విది విధానాలు ప్రకటి%శీ%చకపోవడంతో అమలు చేస్తారా లేదా అనే అనుమానాలు కలుగుతున్నాయని అన్నారుప్రతి నిరుపేద దళిత కుటుంబానికి ఇంటి స్థలం ఇందిరమ్మ ఇండ్లు 6లక్షలతో నిర్మించి.ఇవ్వాలన్నారు.ఈ సమావేశంలో కె వి పి ఎస్ జిల్లా అధ్యక్షులు మొదుంపల్లి శ్రావణ్, (సి ఐ టి యు)నాయకులు సిపెల్లి రవీందర్, కె వి పి ఎస్ నాయకులు గద్దల శేఖర్, రాజు,ఇమ్రాన్, సూరజ్, తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ వెహికల్ డ్రైవర్స్ కొరతను భర్తీ చేయాలి..

**బీఎంఎస్ ఆర్‌జీ-1 ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్..**



**గోదావరిఖని, జనంసాక్షి:** సింగరేణి రామగుండం-1 ఏరియాలో జీడీకే.ఓసీపీ-5, ఏరియా ఆసుపత్రిలో అంబులెన్స్ డ్రైవర్స్ కొరత కారణంగా గతంలో నరేష్ అనే కార్మికుడు సకాలంలో అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో ప్రాణాలు కోల్పోయారని బీఎంఎస్ ఆర్‌జీ-1 ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్ పేర్కొన్నారు. అంబులెన్స్ అందుబాటులో ఉన్నప్పటికీ కంపెనీ సంజీవని అంబులెన్స్‌కు డ్రైవర్లు లేరని, వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.గతంలో ఇక్కడి నుంచి దాదాపుగా 11మంది డ్రైవర్లను వేరే ఏరియాలకు బదిలీచేశారని,కొందరు పదవీవిరమణ పొందానికి సిద్ధంగా ఉన్నారని,మరికొందరు అనారోగ్యంతో ఉన్నారని పేర్కొన్నారు.మెటీరియల్ ట్రాన్స్‌పోర్ట్ చేసే లారీల టెండర్లు పూర్తయ్యాయని, టిప్పర్ లారీల ద్వారా మెటీరియల్ ట్రాన్స్‌పోర్ట్ చేస్తున్నారని దానివల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.రామగుండం ఏరియా.1లో వెంటనే డ్రైవర్లను భర్తీ చేయాలని,టెండర్లు త్వరితగతిన పూర్తి చేయాలని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) ఆర్‌జీ-1 ఏరియా ఉపాధ్యక్షులు కర్రావుల మహేష్ డిమాండ్ చేశారు.

# పట్టభద్రులకు, నిరుద్యోగుల సేవల కోసమే ఎమ్మెల్సీగా పోటీ

**ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్‌రావు**

**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 20, (జనంసాక్షి) :** నిరుద్యోగులకు, పట్టభద్రులకు సేవలు చేయడానికి ఎమ్మెల్సీగా పోటిలో ఉన్నానని పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపిస్తే నిరుద్యోగులకు, ఉద్యోగాల కోసం, విద్యార్థులకు ప్రైవెట్ కార్పొరేట్ పాఠశాలలో నామమాత్రపు ఫీజులతో విద్యను అందించేలా కృషి చేస్తానని ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్తి యాదగిరి శేఖర్‌రావు అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బుధవారం రాత్రి తమను గెలిపించాలని ప్రచారాన్ని చేశారు. మండల కేంద్రంలోని విజ్ఞాన్ పాఠశాలలో ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు.శేఖర్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందన్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్‌లు పెండింగ్‌లో ఉన్నాయని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వంతో కొట్లాడైనా సాధించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రైవేట్ పాఠశాలలో రాష్ట్ర అధ్యక్షునిగా నాలుగు సంవత్సరాలు పనిచేసి రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలలో మంచి



నాణ్యమైన విద్యను అందించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. 20 సంవత్సరాల నుండి ట్రస్మాలో ఉంటూ రాష్ట్రంలోని అని ప్రాంతాలను సందర్శించడం జరిగిందన్నారు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపిస్తే, గెలిచాక నిరుద్యోగులకు అన్యాయం చేయకుండా ఉద్యోగాల కోసం ప్రభుత్వంతో పోరాటం చేసి ఉద్యోగాలు వచ్చేలా ఉద్యమాలు చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు తెడ్డు రవి, విజ్ఞాన్ పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ లతీఫ్, ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్, సంతోష్ కుమార్, పీఈటి భరత్ కుమార్, రాకేష్‌లు పాల్గొన్నారు.

# సింగరేణి విద్యా సంస్థలను అత్యుత్తమ సంస్థలుగా తీర్చిదిద్దడానికి అడుగేస్తున్నాం

**గోదావరిఖని, జనంసాక్షి:** సింగరేణి విద్యా సంస్థలలో 9 పాఠశాలలు, ఒక మహిళా జూనియర్ కాలేజ్, ఒక మహిళా డిగ్రీ, పీజీ కాలేజ్, ఒక పాలిటెక్నిక్ కాలేజ్‌లలో మొత్తం 7642 విద్యార్థులతో విజయవంతంగా నడిపిస్తున్నామని సింగరేణి యాజమాన్యం తెలిపింది. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి అకాడమిక్స్ క్రీడలు అథ్లెటిక్స్, మ్యూజిక్,ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ఇస్తున్నామన్నారు.విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యని అందించాలనే ఉద్దేశంతో యోగా.. మెడిటేషన్ నేర్పిస్తున్నామన్నారు.అధ్యాపకులు, ఆచార్యులకు ఫ్యాకల్టీ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజ్..పాలిటెక్నిక్ కాలేజ్‌లో ఎన్‌పిటీఈఎల్ చాప్టర్‌ను ప్రారంభించి విద్యార్థులను, అధ్యాపకులను అనేక కోర్స్‌లలో నమోదు చేయిస్తామన్నారు. దీని ద్వారా విద్యార్థులకు అనేక అవకాశాలు వస్తాయని యాజమాన్యం ఈ యొక్క కోర్స్‌ను ప్రవేశ పెట్టబోతుందన్నారు. సింగరేణి పాలిటెక్నిక్ కాలేజ్‌లో న్యాక్ అక్రిడేషన్ కొరకు దరఖాస్తు చేసుకోవడం జరుగుతుందన్నారు.ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఐఐటీ జేఈఈ నీట్, బిట్సాట్ పరీక్షలపై అవగాహన..కోచింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. సింగరేణి కాలరీస్ హై స్కూల్, సెక్టార్-3 గోదావరిఖని సీబీఎస్సీ సిలబస్‌ను ఈ సంవత్సరం ప్రారంభించనున్నామన్నారు.పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ నిర్వహించి గైర్హాజారు నివారించడం, సమయపాలన పాటించడం గురించి చెప్పడం జరుగుతుందన్నారు.అలాగే వారిని మంచి శిక్షణ పద్ధతులు లైఫ్ స్కిల్స్, కమ్యూనికేషన్ ఎలా ఇవ్వాలో చెప్పడం జరుగుతుందన్నారు.స్కూల్ విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ సైన్స్ ఎగ్జిబిషన్, ఎడ్యుకేషన్ టూర్‌లకు తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు.సింగరేణి పాఠశాలల కరస్పాండెంట్లు ఎప్పటికప్పుడు స్పెషల్ ఫోకస్ పెడుతున్నారన్నారు.సుమారు అధ్యాపకులు, విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించవలసిందిగా కోరడం జరుగుతుందన్నారు.అలాగే పదవ తరగతి విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు.సింగరేణి కాలరీస్ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ విద్యార్థినులు, అధ్యాపకులు ఇస్రో స్టార్ట్ ప్రోగ్రాంలో పాల్గొనడం జరిగిందన్నారు.అలాగే సింగరేణి విద్యార్థిని విద్యార్థులు గౌరవ ప్రధానమంత్రి వర్యుల పరీక్ష పే చర్చ అనే కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు.సింగరేణి పాఠశాలలో మొదటిసారిగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సైన్స్, మ్యాథ్స్ ఒలింపియాడ్స్ లో పాల్గొనడం జరిగింది అలాగే సీఎం కప్ క్రీడలలో సుమారు 500 విద్యార్థులు పాల్గొనడం జరిగిందన్నారు.సింగరేణి విద్యా సంస్థల అధ్యాపకులు,ఉపాధ్యాయులు టీచర్స్ యాప్ డౌన్లోడ్ చేయడం జరిగిందన్నారు.ఐఐటీ ప్రవర్తక్ కెరీర్ కౌన్సెలింగ్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. విద్యార్థుల పరీక్షల దృష్ట్యా పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు పెట్టి దృష్టి పెడుతున్నామన్నారు. ఇందులో భాగంగా వారికి అల్పాహారం/స్నాక్స్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. పాఠశాలల ఆవరణలో భారతదేశ మరియు ప్రపంచంలో పేరుగాంచిన శాస్త్రవేత్తల మరియు స్వాతంత్ర సమరయోధుల ఫ్లూట్ బోర్డ్‌లను పెట్టడం జరిగిందని పేర్కొన్నారు.అన్ని సింగరేణి పాఠశాలలో న్యాక్ ప్రారంభించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సంవత్సరం సింగరేణి కాలరీస్ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ మరియు సింగరేణి కాలరీస్ హై స్కూల్ మందమర్రి 50 వసంతాలు పూర్తిచేసుకుని స్వర్ణోత్సవాలు జరుపుకోబోతున్నామని పేర్కొన్నారు.



## సామాజిక సేవలో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్..

**రోగులకు పండ్ల పంపిణీ..**

గోదావరిఖని, జనంసాక్షి: సామాజిక సేవలో పిఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ముందుండి పని చేస్తామని ట్రస్ట్ అధ్యక్షుడు పెంద్రు డిల్కెట్ అన్నారు. సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పిఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్నార్థులకు, నిరాశ్రయులకు, నిరుపేదలకు, అభాగ్యులకు సేవా కార్యక్రమాలతో అండగా నిలుస్తామని, భవిష్యత్‌లో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు పెంద్రు డిల్కెట్, ఉపాధ్యక్షులు పెంద్రు ప్రజ్వల, ప్రధాన కార్యదర్శి మారం రాజ్‌కుమార్, కోశాధికారి పెంద్రు జీవన్, కార్యనిర్వాహక సభ్యులు దాసరి బాలకృష్ణ, సలిగంటి సుమంత్, స్వచ్ఛంద కార్యకర్తలు దాసరి అరుణ, సునీత, ఆర్.హేమలత, కె.శ్యాం తదితరులున్నారు.

## ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నీటిని విడుదల చేయాలి..

**- బీజేపీ నాయకులు గుండబోయిన లక్ష్మణ్‌యాదవ్..**

**- గోదావరినది వద్ద నిరసన ప్రదర్శన..**




గోదావరిఖని, జనంసాక్షి:మహాశివరాత్రి ఈనెల 26న ఉన్నప్పటికీ భక్తులు పుణ్యస్నానమచారించడానికి గోదావరినదిలో లో నీటి నిల్వలు ఉంచకపోవడంపై బిజెపి పార్లమెంట్ కో-కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్‌యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.గోదావరినది వద్ద బిజెపి ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో దాదాపుగా 3 లక్షల జనాభా ఉందన్నారు.ఈ ప్రాంతంలో ప్రధాన పరిశ్రమలు అయినటువంటి సింగరేణి ఎన్టీపీసీ జెన్కో లాంటి ప్రధాన పరిశ్రమలు ఉన్నాయన్నారు. తలాపున గోదావరి నది ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు నీటి ఎద్దడి ఏర్పడటం విచారించవలసిని విషయమన్నారు. రాబోయే వేసవి కాలనీ దృష్టిలో పెట్టుకొని కూడా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకోకపోవడం భారతీయ జనతా పార్టీ పక్షాన నిరసన తెలుపుతున్నమ్మన్నారు.మహాశివ రాత్రి పండగ ఉన్న స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్,ఇన్చార్జి కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీలు ఈ సమస్యపైన దృష్టి పెట్టకపోవడం సరి కాదన్నారు.దీనిపై వెంటనే స్పందించి ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నీటి గేట్లు తెరిచి నీటిని వదలాలని ఆయన డిమాండ్ చేశారు ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి ఉపాధ్యక్షులు జనగామ సాగర్, కార్పొరేషన్ యువమోర్చా అధ్యక్షులు పెద్దపల్లి భాస్కర్ హిందూ భక్తులందరు పాల్గొన్నారు.

# సింగరేణి ఏరియా ఆసుపత్రిలో పిల్లల డాక్టర్‌ను నియమించాలి..

**- ఏసీఎంఓకు వినతీపత్రం ఇచ్చిన టీబీజీకేఏస్..**

గోదావరిఖని, జనంసాక్షి: తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఏస్) ఆర్‌జీ-వన్ వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి శంకర్ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో ఏరియా హాస్పిటల్‌లో పీడియాట్రిక్( పిల్లల వైద్యులు) లేనందున సింగరేణి ఉద్యోగుల పిల్లల అనారోగ్య సమస్యలపై నిత్యం వందలాదిమంది చికిత్స కోసం వస్తున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో ఆసుపత్రిలో ఇద్దరు పిల్లల వైద్యులు 24 గంటలు వైద్య సేవలు అందించాల్సి ఉండగా, ఏరియా హాస్పిటల్‌లో ఒక్కరు కూడా అందుబాటులో




లేరన్నారు.రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ నుంచి పిల్లల వైద్యులు మూడు రోజులు ఈ ఏరియా హాస్పిటల్‌కు వచ్చి వైద్య సేవలు అందిస్తున్నారన్నారు.దీనితో చిన్నపిల్లలకి ఏ సమస్య వచ్చినా ప్రైవేటు ఆసుపత్రి వెళ్లాల్సి వస్తుందని తీవ్రమైన ఇబ్బంది ఏర్పడుతుందని, దీనికి తోడు చిన్న పిల్లలకు సంబంధించిన ప్రత్యేక వార్డు కూడా అందుబాటులో లేకుండా పోయిందన్నారు.వేలాది రూపాయలు ప్రైవేటు ఆసుపత్రులకు వెచ్చించడం వల్ల యువకార్మికులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. అదేవిధంగా సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో సింగరేణి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, అదేవిధంగా రోగులకు సంబంధించిన సమస్యలు, స్థానిక సమస్యలపై విన్నవించేందుకు టీబీజీకేస్ ప్రతినిధిగా పిట్ సెక్రటరీగా ఎండి అప్సర్‌పాషను నియమించామన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి, చెల్పూరి సతీష్, దూట శేషగిరి, కొండ అంజయ్య, సిహెచ్ శ్రీనివాస్, జనగామ మల్లేష్, వాసర్ల జోసెఫ్, బొగ్గుల సాయికృష్ణ, పుప్పాల రవీందర్, మహేందర్‌రెడ్డి, మురళి, టీబీజీకేఏస్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మండల వ్యవసాయ అధికారిగా దుర్గరాజు బాధ్యతలు



ముస్తాబాద్ ఫిబ్రవరి (జనంసాక్షి): ముస్తాబాద్ మండల కేంద్రంలోని మండల వ్యవసాయ అధికారి బదిలీపై చందుర్తి మండలం నుండి ముస్తాబాద్ మండలంకు సిహెచ్ దుర్గరాజు బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో రైతులకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని అన్నారు ఏదైనా సమస్య ఉంటే లేరుగా నాకొచ్చి కలవచ్చు మీ సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు .

## గుడి గంటను దొంగిలించిన దొంగలు



ముస్తాబాద్ (జనంసాక్షి):మండలం మొర్రాయిపలే గ్రామంలో చౌడమ్మ గుడిలో గుర్తుతెలియని వ్యక్తులు గంటను దొంగిలించారు. దాదాపు పదివేల విలువగల గంట గతంలో కూడా గల్లపెట్టను దొంగిలించడం జరిగింది పోలీసులకు సమాచారం అందించడం సమర స్థలానికి చేరుకొని పోలీసులు పోస్టేయిలో పరిశీలించి దొంగను పట్టుకుంటామని అన్నారు.

## రెండవసారి నియామకం



ముస్తాబాద్ ఫిబ్రవరి (జనంసాక్షి): ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామానికి చెందిన కొండం రాజిరెడ్డి రెండవసారి వేములవాడ రాజన్న సేవలు చేయడానికి అవకాశం వచ్చినందుకు హర్షం వ్యక్తం చేస్తున్న మండల కాంగ్రెస్ నాయకులు. ప్రసిద్ధ దక్షిణ కాశీ గా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి మహాశివరాత్రి ఉత్సవ కమిటీ సభ్యునిగా ఎన్నికైనటువంటి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి గారిని నియమించినందుకు ,దేవాదాయ శాఖ మంత్రి మతి కొండా సురేఖ,కు మంత్రి పొన్నం ప్రభాకర్ కు , ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ కు, సిరిసిల్ల ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి సహకరించిన పెద్దలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు

## అంగన్వాడి తనిఖీ చేసిన సిడిపిఓ ఉమారాణి



గంభీరావుపేట (జనంసాక్షి):మండల కేంద్రంలో అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేసిన సిడిపిఓ ఉమారాణి, ఇందులో భాగంగా పిల్లల పౌష్టిక ఆహారం గురించి, తగు సూచనలు, వారిపట్ల విధి నిర్వహణ భద్రత, పౌష్టిక ఆహారం పిల్లల ఆరోగ్యం గురించి బాగోవుల గురించి తెలుసుకోవడం జరిగింది, ఇది కార్యక్రమంలో సిడిపిఓ తో పాటు సూపర్వైజర్ రేణుక, గంభీరావుపేట లింగన్నపేట సెక్టార్ సంబంధించిన అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల జోలికి వెళితే భవిష్యత్తు అంధకారం

### డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు కృషిచేయాలి.ఎస్సై రమేష్

సుల్తానాబాద్,ఫిబ్రవరి 20 (జనంసాక్షి) : విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళితే భవిష్యత్తు అంధకారం అవుతుందని కరీంనగర్ రీజినల్ నార్కోటిక్ కంట్రోల్ సబ్ ఇన్స్పెక్టర్ జి రమేష్ అన్నారు. గురువారం సుల్తానాబాద్ స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాల నిర్మూలన పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ సినిమాలు, స్నేహితుల ప్రభావంతో విద్యార్థులు, యువకులు మత్తు పదార్థాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్, గంజాయి, మద్యం తదితర మత్తు పదార్థాలకు దూరంగా ఉన్నపుడే ఉన్నతస్థాయికి చేరుకుంటారని తెలిపారు. స్మార్ట్ఫోన్, సోషల్ మీడియాతో కాలక్షేపం చేస్తు విలువైన



కాలాన్ని వృథా చేస్తున్నారని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై సరైన అవగాహన లేకపోవడంతో మోసపోతున్నట్లు తెలిపారు. మంచి పుస్తకాలను చదువుకుంటూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం మత్తు పదార్థాలపై కలిగే దుష్ప్రరిణామాలపై ముద్రించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎంపిక

### మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం జిల్లా అధ్యక్షునిగా దివ్యదర్శనరావు ఎన్నిక

సుల్తానాబాద్,ఫిబ్రవరి 20(జనంసాక్షి) : తెలంగాణ మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్యదర్శనరావు ఎన్నికయ్యారు. గురువారం పెద్దపల్లిలో జరిగిన ఎన్నికల్లో జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి నరేందర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించగా, జిల్లా అధ్యక్షునిగా దివ్యదర్శనరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా పెద్దపల్లి ఎంపీడీవో కే శ్రీనివాస్, కోశాధికారిగా ఎం సురేష్ ముత్తారం ఎంపీడీవో, ఉపాధ్యక్షులుగా బి శైలజ రామగిరి ఎంపీడీవో, ప్రచార కార్యదర్శిగా జి తిరుపతి ఓదెల ఎంపీడీవో, అసోసియేట్ సెక్రటరీగా రామ్మోహన చారి పాలకుర్తి ఎంపీడీవో, కార్యవర్గ సభ్యులుగా ప్రవీణ్ కుమార్ ధర్మారం ఎంపీడీవో, ప్రవీణ్ కుమార్ ఎంపీడీవో ఎలిగేడు, ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపీడీవోల సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన దివ్యదర్శనరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా ఎన్నిక చేసినందుకుగాను పేరుపేరునా ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీడీవోల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, అందరి సహాయ సహకారాలతో సమస్యలను పరిష్కారం చేస్తానని దివ్యదర్శనరావు స్పష్టం చేశారు. కాగా దివ్యదర్శనరావు ఎంపిక పట్ల మండలంలోని పలువురు కార్యదర్శులు, మండల ప్రజా పరిషత్ సిబ్బంది తదితరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణ జూడో సంఘంలో పెద్దపల్లి జిల్లా వాసులకు చోటు

**సుల్తానాబాద్(జనంసాక్షి):** రాష్ట్ర జూడో సంఘం కార్యవర్గంలో పెద్దపల్లి జిల్లా వాసులకు అరుదైన అవకాశం దక్కింది. కరీంనగర్లోని హెూటల్ మైత్రిలో బుధవారం తెలంగాణ రాష్ట్ర జూడో సంఘానికి ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర జూడో సంఘానికి ఉపాధ్యక్షులుగా జిల్లా జూడో సంఘం అధ్యక్షులు మాటేటీ సంజీవ్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా జిల్లా జూడో సంఘం ప్రధాన కార్యదర్శి సిలివేరి మహేందర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఎన్ పరమేశ్వర్ ప్రకటించారు.గత నాలుగేళ్ళుగా జిల్లాలో జూడో క్రీడను విస్తృత పరచడమే కాకుండా 2023 సంవత్సరంలో ఇండియన్ పబ్లిక్ స్కూల్ వేదికగా జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ సౌజన్యంతో అట్టహాసంగా 7వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్స్ జూడో చాంపియన్షిప్ పోటీలను ఘనంగా నిర్వహించి తెలంగాణ వ్యాప్తంగా జిల్లా కీర్తిని ఇనుమడింపజేశారు. మాటేటిసంజీవ్ కుమార్, మహేందర్లు మాట్లాడు తూ తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న జూడో సంఘం బా



ధ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ జూడో సంఘం చైర్మన్, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, తెలంగాణ జూడో సంఘం అధ్యక్ష కార్యదర్శులు రాజ్ కుమార్, జనార్ధన్ రెడ్డి, ఉపాధ్యాక్షులు, మానేరు విద్యాసంస్థల అధినేత అనంతరెడ్డి, పెద్దపల్లి జిల్లా డీవైఎస్ఓ సురేశ్, స్కూల్ గేమ్స్ కార్యదర్శి శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా ఒలంపిక్ సంఘం భాద్యులు మహిపాల్, రమేశ్ రెడ్డి, నాగిరెడ్డి సిద్దారెడ్డి, మహ్మ ద్ కరీం, సీహెచ్ సంపత్ రావు, లక్ష్మణ్, లక్ష్మణ్, పెటా సంఘం అధ్యక్ష కార్యదర్శులు సురేందర్, రమేశ్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు రవీందర్, రాజమల్లు, రమేశ్, వెంకట ఉమాపతి, ముస్తఫా, గుణపతి, శంకరయ్య, శ్రీనివాస్, మహేశ్, రవీందర్ గౌడ్, కుమార్ కిషోర్, ఎండీ యూనిష్ పాష, బాలసాని రాజ్ కుమార్ గౌడ్, దాసరి ప్రసాద్, గెల్లు మధూకర్ యాదవ్, ఆలేటి సంపత్ కుమార్, తదితరులు అభినందించారు.



## వేతనాల పెంపుపై హర్షం

యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 20 (జనంసాక్షి) : ఓబీ కంపెనీలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచడంతో సంబరాలు జరుపుకున్నారు. గురువారం తెలంగాణ చౌరస్తాలో స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ చరిత్రలో మొట్టమొదటిసారిగా ఓబి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచేలా చేసి కార్మికుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి, రామగుండం శాసనసభ్యుడికి ఓబి కాంట్రాక్ట్ కార్మికులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. గత మూడు రోజులుగా ఓబి కాంట్రాక్ట్ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్యే మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి విషయం తెలపడంతో వారి సహకారంతో సంబంధిత కాంట్రాక్టర్, అధికారులతో మాట్లాడి ఓబి కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు 2800/-రూపాయలు వేతనాలు పెంచేలా కృషిచేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బీ. శంకర్ నాయక్, రాజేష్, మార్క రాజు, రాములు, లక్ష్మణరావు, ఓబీ కాంట్రాక్టు కార్మికులు బొల్లం రాజు, బొగ్గుల రాజు, మహమ్మద్ రఫీక్, పాష, తోట శ్రీనివాస్, రాకేం శ్రీనివాస్, కుమార్ నాయక్, రాజ్ కుమార్, తోట వేణు తదితరులు పాల్గొన్నారు.

## మేధావుల సభకు మేధావి ప్రసన్న కుమార్ గౌడ్ ను పంపండి

సుల్తానాబాద్(జనంసాక్షి): ఈ నెల 27న జరిగే మెదక్ అదిలాబాద్ నిజాంబాద్ కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ అభ్యర్థిగా మేధావి ప్రసన్న హరికృష్ణ గౌడ్ ను పంపించాలని మాజీ సర్పంచ్ పడాల అజయ్ గౌడ్ కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గురువారం పడాల అజయ్ గౌడ్ తన అనుచరులతో సుల్తానాబాద్ పట్టణంలో కోర్టుతోపాటు తదితర ప్రాంతాలలో ప్రసన్న హరికృష్ణ గౌడ్కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పడాల అజయ్ గౌడ్, తుమ్మ రాజ్ కుమార్ తదితరులు మాట్లాడుతూ మేధావుల సభలో మేధావులు ఉంటేనే చట్టాలలో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే, చట్టాలు వెలుగులోకి వస్తాయని వారు స్పష్టం చేశారు. సుల్తానాబాద్ పట్టణంలో కోర్టులో న్యాయవాదులను కలిసి కరీంనగర్, నిజామాబాద్ ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల పులి ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈనెల 27న జరగనున్న పట్టాభద్రుల ఎన్నికలలో బీసీ బిడ్డను ఆదరించి గెలిపించాలని కోరారు.తుమ్మ రాజ్కుమార్,శ్రీకాంత్ రెడ్డి, తుమ్మ నిశాంత్ ,పొన్నం చంద్రయ్య గౌడ్, ఆరెపల్లి సర్వేశ్, రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.



## జీఎంగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న మధుసూధన్కు సన్మానం

యైటింక్లయిన్ కాలనీ (జనంసాక్షి) : సింగరేణి సంస్థ ఓసీపీ-3లో పీఓగా పని చేస్తు జీఎంగా పదోన్నతిపై కొత్తగూడెం కార్పోరేట్కు వెళ్లుతున్న సుంకరి మధుసూదన్ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆర్జీ-2 ఓసిపి-3 ప్రాజెక్ట్ ఆఫీసర్గా, విధులు నిర్వహిస్తున్న మధుసూదన్కు ఇటీవల జిఎం (సిఎంసి) గా పదోన్నతి లభించింది, ఈ మేరకు ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పూలబొకేఅందించి, శాలువ కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. సంఘ



నాయకులు కొంకటి లక్ష్మణ్, బొంకూరి మధు, మైస రాజేష్, హబీబ్షా, ఇరుగురాళ్ల కిష్టయ్య, ఆకునూరి బాలాంకుష్, కొంకటి సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి సమావేశాన్ని విజయవంతం చేయండి

సుల్తానాబాద్,ఫిబ్రవరి 20(జనంసాక్షి) : ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా నేడు పెద్దపల్లి నందన గార్డెన్ లో కేంద్ర హెూమ్ సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ తో జరిగే సమావేశాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని సీనియర్ బిజెపి నాయకులు సౌదరి మహేందర్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం సౌదరి మహేందర్ యాదవ్ మాట్లాడుతూ 25 మంది సభ్యులకు ఒక కమిటీ ఏర్పాటు చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో



బిజెపి పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థితో పాటు పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త నాయకులు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. అందులో భాగంగానే నేడు కేంద్ర సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ దిశా దశ నిర్దేశం చేసేందుకు పెద్దపల్లి నందన గార్డెన్ లో సమావేశం ఏర్పాటు చేశారని, సమావేశాన్ని అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## యూరియా కొరతతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు



**రాయికల్ ఫిబ్రవరి 20(జనంసాక్షి):** జగిత్యాల జిల్లాలో రైతులు యూరియా ఎరువుల కొరతతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేస వికాలంలో మొక్కజొన్న, వరి చెరు పుట్ట దశలో ఉండటం వల్ల అత్యవసరంగా అవసరమైన యూరియా సరఫరాలో జాప్యం ఏర్పడడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వేసవి కాలం పంటలకుసరిపోయే యూరి యా నిల్వ ఉంచడంలో అధికారులు నిర్లక్ష్యం చేశారు. ప్రభుత్వం అంది ంచాల్సిన యూరియా సరఫరా కాకపోవడంతో, మోసపోయే పరిస్థితి నెలకొంది. బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు యూరియా కొనాల్సిన పరి స్థితి ఉంది. ఈ నేపథ్యంలో జిల్లా వ్యవసాయ అధికారులు మా ర్కెడ్ అధికారులను తక్షణమే చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమైన యూరియా ఎరువులు అందించాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వం ఈ సమస్యను త్వరగా పరిష్కరించకపోతే, రైతులు పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చి ఆందోళన ఆందోళనలో చేపడతామని బిజెపి కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు ముత్యం రెడ్డి డిమాండ్ చేస్తున్నారు.

## ఢిల్లీ సీఎం రేఖగుప్త అయినందుకు మండలంలో ఆర్యవైశ్యుల సంబరాలు



**ముస్తాబాద్ ఫిబ్రవరి (జనంసాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రంలోని పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షులు కూర సంతోష్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు ఢిల్లీ సీఎం రేఖ గుప్తా అయినందుకు మండల ఆర్యవైశ్య సంఘ నాయకులు పటాసులు కాల్చి మిఠాలు పంచిపెట్టి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య అధ్యక్షులు కూర సంతోష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులంతా సమాజసేవలో ముందుంటారని అన్నారు .రాజకీయంగా కూడా ముందుండాలి ప్రతి దాంట్లో పోటీ చేసి ఆర్యవైశ్యులు కూడా రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు రాబోయే స్థానిక ఎలక్షన్లో కూడా వార్డు సభ్యుల నుండి జెడ్పిటిసి దాకా పోటీ చేసి మన సత్తా చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు మాచేటి లక్ష్మణ్ గుప్తా, ఆర్యవైశ్య నాయకులు బిక్షపతి, విజయ్, కుమార్, శ్రీకాంత్ చంద్రం, రమేష్, శ్రీనివాస్ ,నాగేష్, నందన్ సతీష్, నరేష్, పెంటయ్య ,కృష్ణమూర్తి అంజయ్య ,బాలరాజు ,భద్రయ్య చంద్రం ,శ్రీనివాస్ ,సుదర్శన్ నారాయణ, రాజు,తిరుపతి, ఈ కార్యక్రమంలో, బిజెపి రాష్ట్ర నాయకులు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా ఎన్ఎస్‌వీ క్యాంపు విజయవంతం



**రాయికల్ ఫిబ్రవరి20 (జనంసాక్షి):** రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబ నియంత్రణ కోసం మెగా ఎన్ఎస్‌వీ (నాన్ స్కాల్పల్ వాసెక్టమీ) శాస్త్రచికిత్స శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆదేశాల మేరకు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శశికాంత్ రెడ్డి, ఒడ్డెలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించబడింది. ఈ ప్రత్యేక శిబిరంలో డాక్టర్ యాఖుబ్ పాషా మోటి మోడ్ విధానంలో కోత-కుట్టులేని శస్త్రచికిత్సలు నిర్వహించారు. మొత్తం 41 మంది పురుషులకు ఈ విధానం ద్వారా శస్త్రచికిత్స చేయడం జరిగింది. క్యాంప్ నిర్వహణను కోఆర్డినేటర్ డాక్టర్ రవిశంకర్ పర్యవేక్షించగా, శిబిరం విజయవంతంగా పూర్తి అయ్యింది. ఈ శిబిరం ద్వారా పురుషుల కుటుంబ నియంత్రణపై అవగాహన పెంపొందించేందుకు వైద్య బృందం ప్రత్యేకంగా శ్రద్ధ వహించారు.

## మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా మహమ్మద్ జహంగీర్



**ముస్తాబాద్ఫిబ్రవరి(జనంసాక్షి):**ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ జహంగీర్ అంతర్జాతీయ మన హక్కుల రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైనందుకు నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా. మాట్లాడుతూ తను గత 30 సంవత్సరాలుగా సుదీర్ఘంగా ప్రజా జీవితంలో ఉన్నానని ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నానని, తను బ్రతుకుతెరువుకు ఎడారి దేశం వెళ్లిన అక్కడికి వచ్చిన మన దేశ కార్మిక సోదరులకు జరుగుతున్నటువంటి అన్యాయాలపై స్పందిస్తూ పోరాటం చేశానని, మన ప్రాంతానికి వచ్చిన తర్వాత కూడా అదే పోరాటాన్ని కొనసాగిస్తున్నానని, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజల పక్షాన ప్రజా హక్కులకు ఎక్కడ భంగం కలిగినా ప్రజల గొంతుకై పోరాటం చేస్తానని ప్రజా హక్కుల సాధనే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. ఈ అవకాశం కల్పించిన అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం అధ్యక్షుడికి, కమిటీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

◆ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్





**బిచ్కుంద, ఫిబ్రవరి (జనంసాక్షి) :**మేరా యువ భారత్ కార్యక్రమంలో భాగంగా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద, డోంగ్లి, జుక్కల్, మద్నూర్ మండలాల్లో గురువారం నాడు క్లస్టర్ ఆఫ్ బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ సమావేశం 2025 ను బిచ్కుంద డిగ్రీ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ మాట్లాడుతూ క్రీడలతో యువత మానసిక ఉత్సాహంతో విద్య పట్ల శ్రద్ధ చూపిస్తారని తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసం, ప్రశాంతత, దృష్టి పెంపడం, ఒత్తిడి నియంత్రణ వంటి అనేక ప్రయోజనాలను కలిగిస్తాయి. క్రీడలు ఆడటం వల్ల శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి ఎంతో సహాయపడుతుందని పేర్కొన్నారు. అనంతరం నెహ్రూ కేంద్ర వాలంటీర్ సునీల్ రాథోడ్ మాట్లాడుతూ యువతరం ఆటల్లో ఉత్సాహం చూపిస్తూ ఫిట్ ఇండియాను తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకుందని నెహ్రూ యువ కేంద్రం అలాగే గ్రామీణ స్థాయి క్రీడాలను ప్రోత్సహించడానికి యువతకు ఈ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని, వాలీబాల్ కబడ్డీ బ్యాడ్మింటన్ పరుగు పందాల పోటీలను నిర్వహించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. యువతకు తగిన బహుమతులను ప్రశంస పత్రాన్ని అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశం, స్పోర్ట్స్ ఇంచార్జ్ సంజీవరెడ్డి, అధ్యాపకులు రేవతి, రమేష్, సాయిలు, వెంకటేష్, ఆనంద్ రెడ్డి మరియు విద్యార్థిని విద్యార్థులు కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## జీఎంగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్లుతున్న మధుసూధన్‌కు సన్మానం



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 20 (జనంసాక్షి) :** సింగరేణి సంస్థ ఓసీపీ-3లో పీఓగా పని చేస్తు జీఎంగా పదోన్నతిపై కొత్తగూడెం కార్పోరేట్‌కు వెళ్లుతున్న సుంకరి మధుసూదన్‌ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆర్జీ-2 ఓసిపి-3 ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా, విధులు నిర్వహిస్తున్న మధుసూదన్‌కు ఇటీవల జిఎం (సిఎంసి)గా పదోన్నతి లభించింది, ఈ మేరకు ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పూలబొకేఅందించి, శాలువ కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కొంకటి లక్ష్మణ్, బొంకూరి మధు, మైస రాజేష్, హబీబ్‌షా, ఇరుగురాళ్ల కిష్టయ్య, ఆకునూరి బాలాంకుష్, కొంకటి సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు పెంచడంతో ఓబీ కాంట్రాక్టు కార్మికులు సంబరాలు



**యైటింక్లయిన్ కాలనీ, (జనంసాక్షి) :** ఓబీ కంపెనీలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచడంతో సంబరాలు జరుపుకున్నారు. గురువారం తెలంగాణ చౌరస్తాలో స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ చరిత్రలో మొట్టమొదటిసారిగా ఓబి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచేలా చేసి కార్మికుల జీవితాల్లో వెలుగులు ప్రసాదించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి, రామగుండం శాసనసభ్యుడికి ఓబి కాంట్రాక్ట్ కార్మికులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. గత మూడు రోజులుగా ఓబి కాంట్రాక్ట్ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్యే మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి విషయం తెలపడంతో వారి సహకారంతో సంబంధిత కాంట్రాక్టర్, అధికారులతో మాట్లాడి ఓబి కాంట్రాక్ట్ కార్మికులకు నెలకు 2800/-రూపాయలు వేతనాలు పెంచేలా కృషిచేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బీ. శంకర్ నాయక్, రాజేష్, మార్క రాజు, రాములు, లక్ష్మణరావు, ఓబీ కాంట్రాక్టు కార్మికులు బొల్లం రాజు, బొగ్గుల రాజు, మహమ్మద్ రఫీక్, పాష, తోట శ్రీనివాస్, రాకేం శ్రీనివాస్, కుమార్ నాయక్, రాజ్ కుమార్, తోట వేణు తదితరులు పాల్గొన్నారు.

## భాజాపా ఎమ్మెల్సీ గెలుపు కోసం ప్రచారం






**బిచ్కుంద, (జనంసాక్షి):** కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ బిజెపి అభ్యర్థులైనటువంటి మల్కా కొమురయ్య డాక్టర్ అంజి రెడ్డిలను టీచర్స్ పట్టబద్రులు అందరూ క్రమ సంఖ్య ఒకటికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని బిచ్కుంద మండలంలో విద్యాసంస్థలు పాఠశాలలో మేధావి వర్గానికి చెందిన ఉపాధ్యాయులను పట్టభద్రులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయమని ప్రచారం చేయడం జరిగింది. ఎమ్మెల్సీ అభ్యర్థి గెలిపే లక్ష్యంగా బిచ్కుంద మండలకేంద్రంలో బిజెపి పార్టీ ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జాదవ్ పండరి నాయక్ బీజేవైఎం మండల అధ్యక్షులు బుడాల గంగరాజు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ జడ్పిటిసి



**నాగిరెడ్డిపేట,ఫిబ్రవరి 20 (జనంసాక్షి) :**మండలంలోని పోచారం గ్రామ రిటైర్డ్ ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి కుమార్తె పూజిత వివాహ వేడుకలు హైదరాబాదులోని కొంపల్లి చంద్రారెడ్డి గార్డెన్లో నిర్వహించగా అట్టి వివాహ వేడుకల్లో మండల మాజీ జెడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించి నూరేళ్ల జీవితాన్ని సుఖ సంతోషాలతో పిల్లాపాపలతో గడపాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పోచారం గ్రామస్తులు,మండల నాయకులు, వివిధ అధికారులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

◆ చికిత్స పొందుతూ అక్కడికక్కడే చనిపోయాడు



**గాంధారి, ఫిబ్రవరి 20 (జనంసాక్షి) :**గాంధారి మండలం గుర్జాల్ గ్రామానికి చెందిన సోప్పరి మాణిక్యం వయసు 40 సంవత్సరాలు తనకున్న వ్యవసాయ పొలంలో రెండు బోర్లు వేయగా పడకపోవడంతో, అలాగే దుబాయ్‌కి వెళ్లి వచ్చినా గాని అతను చేసిన అప్పులు తీరకపోవడంతో, చేసినా అప్పులు ఎలా తీర్చాలని మనవేదన గురి అయ్యి నిన్న ఉదయం 10 గంటలకు తన వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు తాగి, తూలుతూ వస్తుండగా అది గమనించిన అతను కొడుకులైన సంగమేశ్వర్, సందీప్, కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి, అక్కడి నుండి సికింద్రాబాద్ గాంధీ హాస్పి టల్‌కి తరలించగా చికిత్స పొందు నిన్న రాత్రి 10 గంటలకు చనిపోయి నాడు. భార్య సొప్పరి లక్ష్మి, ఫిర్యాదు మేంకు ఎస్ఐ ఆంజన్నేయులు, కేసు నమోదు చేశామని తెలిపారు.

## మహిళ సమాఖ్య కార్యవర్గం ఎన్నిక



**పిట్లం,ఫిబ్రవరి20,(జనంసాక్షి) :**మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామ మహిళా సమాఖ్య నూతన కార్యవర్గాన్ని డ్వాక్రా సంఘం మహిళల ఆధ్వర్యంలో గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షురాలిగా మార్గం భారతి,ఉపాధ్యక్షురాలుగా బి.నాగమణి,కార్యదర్శిగా సవిత బాయి,కోశాధికారి విజయలక్ష్మి, సహాయ కార్యదర్శిగా జి.సావిత్రిలు ఎన్నికయ్యారు.

## కేంద్ర విద్యా శాఖ మంత్రిని కలిసిన సమగ్ర శిక్ష ఉద్యోగులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి,(జనంసాక్షి) :**సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులర్ పే స్కేల్ తక్షణ సాధనకై కేంద్ర బడ్జెట్ కేటాయిపు కోసం బిజెపి డిప్యూటీ పోర్ లీడర్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆధ్వర్యంలో ఢిల్లీలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఢిల్లీలోని తన నివాసంలో గురువారం కలిసినట్లు స్టేట్ సెక్రెటరీ సత్యనారాయణ తెలిపినారు. కేంద్ర మంత్రితో సమగ్ర శిక్ష ఉద్యోగల సమస్యలపై చర్చించడం జరిగింది.పే స్కేల్ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రపోజల్ పెడితే కేంద్రం వాటా 60% ఇస్తామన్నారు. ఇట్టి విషయాన్ని ముఖ్యమంత్రికి వెంటనే ప్రతిపాదనలు పంపాలని లెటర్ రాస్తానని అన్నారు. ఇతర రాష్ట్రాలలో ఉద్యోగులను క్రమబద్ధీకరించారు అనే విషయాన్ని ప్రస్తావించగా ఉద్యోగుల క్రమబద్ధీకరణ అనేది రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోకి వస్తుందని దానికి సంబంధించిన సమస్యను పరిష్కరించడానికి తమ వంతు పూర్తి సహకారం ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో బీజేపీ నేత అశోక్, సంఘం రాష్ట్ర నాయకులు శ్రీధర్ రెడ్డి, అనిల్, చారి, సురేందర్, సత్యనారాయణ, ప్రియాంక దీప్తి, రమేష్, రాజిరెడ్డి, సంధ్యారాణి, బిందుశ్రీ ఇతరులు పాల్గొన్నారు.

## చైల్డ్ ఫ్రెండ్లీ కార్నర్ను ప్రారంభించిన ఐజిపి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20 (జనంసాక్షి) :** సదాశివనగర్ మరియు దేవునిపల్లి పోలీసు స్టేషన్ల నందు చైల్డ్-ఫ్రెండ్లీ కార్నర్ పిల్లల ఆట స్థలములను ప్రారంభించిన మల్టీ జోన్ ఒకటి ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి వారం ప్రారంభించారు.సదాశివనగర్ మరియు దేవునిపల్లి పోలీసు స్టేషన్లలో నూతనముగా ఏర్పాటు చేసిన చైల్డ్-ఫ్రెండ్లీ కార్నర్ పిల్లల ఆట స్థలములను మల్టీ జోన్-1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి, ప్రారంభించడం జరిగింది.చైల్డ్-ఫ్రెండ్లీ కార్నర్ ద్వారా పోలీసు శాఖ సురక్షితమైన మరియు ఆహ్లాదకరమైన వాతావరణములో ఉండే విదముగా పోలీసు స్టేషన్ నందు ప్రత్యేక స్థలాలను ఏర్పాటు చేయడం జరిగింది. మల్టీ జోన్-1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ చైల్డ్-ఫ్రెండ్లీ కార్నర్ ద్వారా ముఖ్యంగా కుటుంబ సమస్యల వలన, వ్యక్తిగత ఇతర భాధాకరమైన పరిస్థితులలో ఎవరైనా పోలీసు స్టేషన్‌ను సందర్శించినప్పుడు వారి పిల్లలు అక్కడ ఎలాంటి జంకు లేకుండా సంతోషముగా, ఆహ్లాదకరముగా ఆడుకునేల ఏర్పాటు చేయడం జరిగిందని. ఇక్కడ పిల్లలు ఇష్టపడే బొమ్మలు, సీటింగ్ మరియు పిల్లలు ఇష్టంగా ఆడుకునే వస్తువులు ఉంటాయన్నారు. ఇప్పటి వరకు కామారెడ్డి జిల్లాలోని 8 పోలీసు స్టేషన్‌లలో ఈ చైల్డ్ ఫ్రెండ్లీ కార్నర్ ప్రత్యేక స్తలాలను ఏర్పాటు చేయడం జరిగిందని. కామారెడ్డి సబ్ డివిజన్ పరిదిలోని కామారెడ్డి, దేవునిపల్లి, భిక్కనూర్ పోలీసు స్టేషన్ లలో, ఎల్లారెడ్డి సబ్ డివిజన్‌లోని ఎల్లారెడ్డి, సదాశివనగర్, గాంధారి పోలీసు స్టేషన్‌లలో అదేవిధముగా బాన్సువాడ సబ్ డివిజన్ పరిదిలోని బాన్సువాడ, బిచ్కుంద పోలీసు స్టేషన్‌లలో చైల్డ్ ఫ్రెండ్లీ కార్నర్ ప్రత్యేక స్తలాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ విధముగా జిల్లాలోని 23 పోలీసు స్టేషన్‌లలో ఈ చైల్డ్-ఫ్రెండ్లీ కార్నర్ పిల్లల ఆట స్థలములను ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు.చైల్డ్-ఫ్రెండ్లీ కార్నర్ ద్వారా జిల్లాలో మంచి పోలీసింగ్ సేవలు అంధించే విధముగా రూపకల్పన చేసిన జిల్లా యస్పిని మరియు ఇందులో సహాయ సహకారాలు అంధిస్తున్న జిల్లా పోలీసు అధికారులను మల్టీ జోన్-1 ఐజిపి అభినందించడం జరిగింది.

## అండ్ కంట్రోల్ రూమ్ సెంటర్‌ను ప్రారంభించిన ఐజిపి





**కామారెడ్డి జిల్లా ప్రతినిది,(జనంసాక్షి) :**కామారెడ్డి పట్టణ పోలీసు స్టేషన్ నందు కమాండ్ కంట్రోల్ సెంట ర్‌ను గురువారం మల్టీ జోన్ 1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు.ఐజిపి గారి చేతులమీదుగా జ్ఞాపకను అందుకున్న కామారెడ్డి పోలీస్ అధికారులు సిబ్బంది కామా రెడ్డి పట్టణ పోలీసు స్టేషన్ నందు నూతనముగా ఏర్పాటు చేసిన 100 నిఘా కెమరాలను మల్టీ జోన్-1 ఐజిపి గౌరవ చంద్రశేఖర్ రెడ్డి. ప్రారంభించడం జరిగింది.కామారెడ్డి పట్టణ ప్రజల సహాయ సహకారంతో ఈ 100 నిఘా కెమరాలను ఏర్పాటుచేసుకోవడం జరిగిందని, కెమరాల ద్వారా నేరస్తులు నేరాలు చేయడానికి బయపడుతారని. ఒకవేళ జరిగిన కూడా నేరస్తులను సిసి కెమరాల ద్వారా గుర్తించి పట్టుకోవచ్చుని తద్వారా సురక్షిత సమాజాన్ని ఏర్పరచుకోవచ్చు అని మల్టీ జోన్-1 ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి. తెలియజే శారు. ఈ 100 నిఘా కెమరాల ఏర్పాటులో భాగస్వాములు అయిన అంధరికి ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి, అభినందించడం జరిగింది. ఇకపై కూడా దాతలు, ప్రజలందరూ ముందుకు వచ్చి కామారెడ్డి జిల్లా అంతటా ప్రతీ గ్రామం కవర్ అయ్యే విధముగా సి సి కెమరాలు ఏర్పా టు చేసువాలసిందిగా ప్రజలందరికి తెలియజేయడం జరిగింది.అదేవిధంగా కామారెడ్డి పట్టణ ఎస్ హెచ్ ఓ చంద్రశేఖర్ రెడ్డిని మరియు సిబ్బందిని ప్రత్యేకంగా ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి గారు అభినందించడం జరిగింది.

## యుద్ధభేరి గోడపత్రాలు ఆవిష్కరణ




**నాగిరెడ్డిపేట,ఫిబ్రవరి 20 (జనంసాక్షి) :**టీఎస్.సిపీఎస్ ఈయు రాష్ట్ర శాఖ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు కుంట ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన యుపిఎస్ విధానానికి వ్యతిరేకంగా మార్చి 2 తేదీన హైదరాబాద్ ధర్నా చౌక్లో యుద్ధభేరి కార్యక్రమంకు సంబందించి గోడపత్రాలను మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన యూపీఎస్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇప్పటికే రెండు రాష్ట్రాలు మహారాష్ట్ర,ఒడిస్సా రాష్ట్రాలు ఏప్రిల్ ఒకటో తేదీన అమలు చేయడానికి ఒప్పుకున్నాయన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్సు ఇస్తామని మేనిఫెస్టిలో పెట్టి హామీ ఇచ్చారు.కావున రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్సు ఇవ్వాల్సిందిగా కోరుతున్నామన్నారు.ఓపిఎస్ ఇచ్చేవరకు ఉద్యమాలు ఆగవని తేల్చి చెప్పారు.మార్చి 2న పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు అవినాష్, వినీల్,కుమార్,అరవింద్,సంగమేశ్వర్,కిష్టయ్య,అనిల్,ఉదయ్, రవీందర్,సతీష్,సంతోష్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లోవై అశోక్ కుమార్‌కి సిపిఎం మద్దతు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎన్నికల్లో టీచర్‌గా పనిచేసి రిటైర్మెంట్ అయిన నిరాడంబరంగా జీవిస్తున్న వై అశోక్ కుమార్ గారికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. మిగతా ఇద్దరు అభ్యర్థులు కూడా ఒకరు రియల్ ఎస్టేట్ వ్యాపారి మరొకరు ప్రవేట్ విద్యాసంస్థల అధిపతి వీరు వీరి ప్రయోజనాల కోసం వ్యాపారాల కోసం వస్తున్నారు తప్ప ప్రభుత్వ విద్యా విధానం పకడ్బందీగా అమలు కోసం ఉద్యమించేందుకు కాదన్నారు కాబట్టి నిజాయితీగా ఉండే అశోక్ కుమార్ ను గెలిపిస్తే ఓటు వేసిన మనకు విలువ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్, మోతి రామ్ నాయక్, కొత్త నరసింహులు, పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు ఆక్సిడెంట్

◆ 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలింపు





**గాంధారి, ఫిబ్రవరి 20 (జనంసాక్షి) :**మండల కేంద్రం తిప్పారం రోడ్డులో గల ఎస్సీ హాస్టల్ వద్ద గాంధారికి చెందిన ట్రాలీ (టాటా వాటర్ ఆటో) ఎస్సీ హాస్టల్ వద్ద పిల్లలు బయట ఆడు తుండగా గాంధారి నుండి తిప్పారం వైపు వెళు న్న ఆటో డీ కొట్టగా ఇద్దరు విద్యార్థులకు తలకి కాళ్ళకి తీవ్ర గాయాలు అయ్యాయి. 108 అంబులెన్స్‌లో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా. విద్యార్థుల వివరాలు పి. సాయి కళ్యాణ్ తండ్రి తానాజీ, 11సంవత్సరాలు, వృత్తి 3 క్లాస్, పిట్లం విలేజ్, పి. అర్జున్ తండ్రి తానాజీ, 12 సంవత్సరాలు, వృత్తి4 తరగతి, చదువుతున్న విద్యార్థులు పిట్లం విలేజ్, అంబులెన్స్ పైలెట్ ప్రకాష్ గౌడ్, తెలిపారు.

## పంచాయతీలను పరిశీలించిన మండల పంచాయతీ అధికారి



**పిట్లం,ఫిబ్రవరి20,(జనంసాక్షి) :** మండల పరిధిలో పలు గ్రామ పంచాయతీలను గురువారం మండల పంచాయతీ అధికారి రాము పరిశీలించారు. కోమటి చెరువు తాండ,గౌరారం తాండ గ్రామ పంచాయతీల్లో గల వైకుంఠ దామలు,నర్సరీలు,పంచాయతీ రికార్డులను తనిఖీ చేసి,పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పంచాయతీల్లో తాగు నీరు సమస్య రాకుండ చూడాలని అన్నారు.ఈయన వెంట స్థానిక పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.